# అధికారంతో అడ్డదారి..

**-పోలీస్ స్టేషన్లలో సిబ్బంది తీరుపై ఉన్నతాధికారుల ఫైర్**
**-ఇప్పటికే కొందరిపై హత్యాచారం, అక్రమసంబంధాల ఆరోపణలు**
**-తాజాగా స్పా, వ్యభిచార గృహాల్లో వసూళ్లకు పాల్పడుతూ మగ్గురు కానిస్టేబుల్స్‌సస్పెండ్**

**హైదరాబాద్, ఆగస్టు 28,ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో ఖాళీల కామ లీలలు ఒకొక్కటిగా బయటపడుతున్నాయి. మహిళలు రక్షణ కల్పించాల్సిన పోలీసులు హత్యచారాలకు పాల్పడటం, అక్రమసంబంధాలు వంటివి పెట్టుకోవడం ఆందోళన కలిగిస్తుంది. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో కొందరు అధికారులు ప్రజలకోసం నిజాయితీగా పనిచేస్తూ ఆదర్శంగా ఉంటుంటే ..మరికొందరు మాత్రం ఆశాఖకు మచ్చతెస్తున్నారు. అధికారం ఉందన్న గర్వంతో, తమకు ఎదురుచెప్పే లేరన్న అహంకారంతో రెచ్చిపోతున్నారు. అడ్డదారులు తొక్కి డిపార్ట్‌మెంట్ పరువు తీస్తున్నారు. తాజాగా మధురానగర్ పిఎస్ పరిధిలో స్పాసెంటర్లు, వ్యభిచార గృహాల నుంచి నెలవారీ మామూళ్లకు పాల్పడుతున్న ముగ్గురు కానిస్టేబుళ్లను సిపి సస్పెండ్ చేశారు. మధురానగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ముగ్గురు కానిస్టేబుల్స్ దామోదర్, నాగరాజు , సతీష్‌లు పిఎస్ పరిధిలోని స్పా సెంటర్లు, వ్యభిచార గృమాల నుంచి నెలవారీ మాముళ్లు వసూళ్లు చేస్తున్నట్లు, అలాగే అక్కడి యువతులతో రాసలీలలకు కూడా పాల్పడుతన్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. దీంతో రంగంలోకి దిగిన పోలీస్ ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. ఈక్రమంలోనే సదరు స్పా సెంటర్‌లో ముగ్గురు కానిస్టేబుల్స్,మరో హోంగార్డు వెళ్ళిన దృశ్యాలను పోలీసులు సిసి కెమెరాల్లో పరిశీలించారు. వారిపై వచ్చిన ఆరోపణలు నిజమని తేలడంతో వారిని సస్పెండ్ చేశారు. వారితో పాటు ఉన్న హోంగార్డు రాజును పోలీస్‌శాఖకు



చెందిన మోటారు ట్రాన్స్‌పోర్టుకు పంపించి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. అలాగే కొద్దిరోజుల క్రితం ఓమహిళలతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడన్న ఆరోపణలతో సిఐని అరెస్ట్ చేసిన సంఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సిసిఎస్‌లో సిఐగా విధులు నిర్వహిస్తున్న ఇన్‌స్పెక్టర్ రాజు సాగర్‌హైవే సమీపంలోని సాగర్ కాంప్లెక్స్ రోడ్డుపై ఓమహిళతో ఏకాంతంగా గడుపుతుండగా.. ఇన్‌స్పెక్టర్ భార్య ఇచ్చిన ఫిర్యాదుతో ఘటనాస్థలికి వెళ్ళిన పోలీసులు సిఐతోపాటు మహిళను పట్టుకున్నారు. అనంతరం భార్య, హోంగార్డు ఇచ్చిన ఫిర్యాదుతో వనస్థలిపురం పిఎస్‌లో కేసు నమోదు చేశారు. అలాగే మారేడ్‌పల్లి సిఐ, మల్కాజ్‌గిరి సిసిఎస్ ఎస్సై, ఉదంతాలు బయట పడినా వివిధ పోలీస్ స్టేషన్లలోని అఫీసర్లపై ఈ తరహా ఆరోపణలు వినిపిస్తున్నాయి. నేరస్తులను పట్టుకోవాల్సిన పోలీసులే నేరస్తులుగా మారుతుండటంతో సర్వత్రా ఆందోళన కలిగిస్తుంది.

**ఇలాంటి వారే టార్గెట్ ..**

గృహహింస, వరకట్న వేధింపులు, భర్తతో కలహాలు, వేర్వేరు కాపురాలు వంటి కేసుల్లో పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారిని పోలీసులు ఏమార్చుతున్నారు. కొంచెం అందంగా ఉంటే చాలు .. కన్నేస్తున్నారు. అలాంటి మహిళలతో మీకు సాయం చేస్తే మాకేంటి ..? అనే బేరాలు అలవోకగా సాగిపోతున్నాయి. దాంతో ప్రజల్లో పోలీసులపై నమ్మకం సన్నగిల్లిపోతుందనడంలో సందేహం లేదు. న్యాయం కోసం పోలీస్ స్టేషన్‌కు పరిగెత్తితే..అమ్మో పోలీస్ స్టేషన్‌కా ?అనే అభిప్రాయాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ఓవైపు శాంతి భద్రతలు పరిరక్షణలో ముందున్నాం... షీటీమ్స్‌తో మహిళలపై నేరాలు అరికట్టాం..అనే చెప్పే పోలీస్ శాఖ ప్రతిష్టకు కొంతమంది పోలీసులు భంగం కలిగిస్తున్నారు. రక్షించినవారే వేధింపులకు పాల్పడుతున్నారు. ఇప్పటికే చాలామంది పై లైంగిక వేధింపుల కేసులు నమోదువుతున్నా మిగతా వారి ప్రవర్తనలో మాత్రం మార్పు రావడం లేదు.

**ఇతర వివాదాల్లోనూ ...**

క్రమశిక్షణతో కూడిన ఉద్యోగం, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించడం, ప్రజల రక్షణ కోసం ప్రాణాలు అర్పించడం పోలీసుశాఖ ప్రధాన విధి. కానీ కొందరు అధికారుల తీరు ఆశాఖకే మచ్చగా మారింది. కొందరు ఎస్సైలు, సిఐలు సివిల్ వివాదాల్లో తలదూర్చుతూ, అక్రమ దందాలను ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు ఎప్పటినుంచో ఉన్నాయి. నిందితులు, బాధితుల నుంచి వసూళ్లు చేస్తున్న ఘటనలు తరచూ బయట పడుతున్నాయి. అక్రమంగా డబ్బులు తీసుకుంటూ ఏసిబికి చిక్కడం, ఇతర ఆరోపణలతో సస్పెన్షన్లకు గురికావడం సర్వసాధారణంగా మారింది.

# పారిశుద్ధ్య సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు

**-హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి**

**చిక్కడపల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త:** జిహెచ్ఎంసి సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో పారిశుద్ధ్య సమస్యల పరిష్కారం విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి హెచ్చరించారు. బుధవారం రామ్‌నగర్ డివిజన్‌లోని ఎస్సార్టీ కాలనీ అజామాబాద్ ప్రాంతంలో జిహెచ్ఎంసి సర్కిల్-డిప్యూటీ కమిషనర్ మహ్మద్ ఖాదర్ మోయినోద్దీన్, కార్పొరేటర్ రవిచారి, డాక్టర్ హేమలతతో కలిసి పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి మాట్లాడుతూ దోమల సమస్యల వల్ల డెంగ్యూ వ్యాధి వ్యాపిస్తోందని, దీని పరిష్కారానికి ఎంటమాలజీ విభాగం అధికారులు పారిశుద్ధ్య విభాగం అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయా సమస్యల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని, ముఖ్యంగా డెంగ్యూ వ్యాధి ప్రభలకుండా ఎంటమాలజీ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానికంగా పారిశుద్ధ్య సమస్యలు ఉత్పన్నం కాకుండా ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని, బస్తీలు, కాలనీలు దోమల నివారణకు మందులు చెల్లాలని సంబంధిత అధికారులను, సిబ్బందిని ఆదేశించారు.

అజామాబాద్ ప్రాంతంలో పారిశుద్ధ్య సమస్యలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి

# ప్రొటోకాల్‌పై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం : ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్

**యూసుఫ్‌గూడ, ఆగష్టు 28, ప్రభాతవార్త :** కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ విషయంలో అధికార యంత్రాంగం ప్రోటోకాల్ పాటించడం లేదని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని జూబ్లిహిల్స్ శాసన సభ్యులు మాగంటి గోపినాథ్ అన్నారు. బుధవారం జూబ్లిహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఖైరతాబాద్ మండల కార్యాలయంలో కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ విషయంలో రెవెన్యూ అధికారులు ఏమాత్రం ప్రోటోకాల్ పాటించడం లేదని అన్నారు. జూబ్లిహిల్స్ నియోజకవర్గం పరిధిలో ఏడు డివిజన్‌లు ఉన్నాయని దాదాపు 4లక్షల వరకు ఓటర్లు ఉన్నారని అయితే రెవెన్యూ మండలాలు 4 ఉన్నాయన్నారు.మేడ్చల్ మల్కాజ్‌గిరికి చెందిన బాల్‌నగర్ మండలం సనత్‌నగర్ నియోజకవర్గానికి చెందిన అమీర్‌పేట మండలం ఖైరతాబాద్ నియోజకవర్గానికి చెందిన ఖైరతాబాద్ మండలం, గోల్కొండకు చెందిన షేక్‌పేట్ మండలం, జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో మండల కార్యాలయం లేకపోవడంతో ప్రోటోకాల్ పాటించడం లేదన్నారు.గత ప్రభుత్వంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చెక్కుల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించామని అయితే ప్రస్తుతం కొందరు తమ పార్టీనుంచి వెళ్ళి పోయి వేరే పార్టీలో చేరి ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.నియోజవర్గంలో 4డివిజన్‌లకు చెందిన ఈసమస్య లేదని అయితే 2డివిజన్‌లకు చెందింది మాత్రమే అధికంగా ఉందన్నారు.నియోజకవర్గం ఇన్‌చార్జ్ మంత్రిగా పొన్నం ప్రభాకర్ ఈసమస్యను జయించాలని అంతేకాకుండా మండల రెవెన్యూ అధికారులు చెక్కులు పంపిణీ చేసి వారి వద్ద నుంచి రూ.10వేల వరకు ఖర్చులకు అడుగుతున్నారని బాధితులు వాపోతున్నారన్నారు.దీనిపై త్వరలోనే జిల్లాకలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేస్తామని అన్నారు.తాము ఎమ్మెల్యేగా ప్రజలచే ఎన్నుకోబడ్డ ప్రజా ప్రతినిధులమని అయిన అధికారులు తగిన విధంగా ప్రధాన్యత ఇవ్వడం లేదని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదివ్యవిజయ్‌కుమార్, యూసుఫ్‌గూడ, కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్, లియాకత్ ఆలీతో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# 'హైడ్రా' ఆక్రమణదారుల గుండెల్లో రైళ్లు

**-రామ్‌నగర్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆకస్మిక తనిఖీలు**

**చిక్కడపల్లి,ఆగస్టు 28 ప్రభాతవార్త:** 'హైడ్రా' ఆక్రమణదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. నగరంలోని రామ్‌నగర్‌లోని మణెమ్మ గల్లీలోని వర్షం నీటి నాలాపై ఉన్న అక్రమ నిర్మాణాలను గుర్తించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్ ఎవి.రంగనాథ్ జిహెచ్ఎంసి ముషీరాబాద్ టౌన్‌ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా జిహెచ్ఎంసి రికార్డుల ప్రకారం రోడ్డు ఆక్రమణలు డాక్యుమెంట్లు పరిశీలలించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రామ్‌నగర్ మణెమ్మ గల్లీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసొసియేషన్ ప్రతినిధులు తమ గల్లీలో వర్షం నీటి నాలా ఆక్రమణలపై రోడ్డు ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలిసి మంగళవారం ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన రంగనాథ్ బుధవారం సాయంత్రం హుటాహుటిన రెవెన్యూ, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి మణెమ్మగల్లీని సందర్శించారు. ఈ సందర్భంగా బస్తీవాసులు సతీష్, మనీషా, ఎంసి.మోహన్, సంధ్యారాణి, నళినితో పాటు పలువురు మాట్లాడుతూ తమ బస్తీలో గత కొన్ని సంవత్సరాలుగా వర్షంపడితే నీరు బయటకు వెళ్ళకుండా బస్తీలోనే నిలిచి ఇళ్ళలోకి వస్తుందని, తద్వారా ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఫిర్యాదు చేశారు. డ్రైనేజీ పైప్‌లైన్ వేస్తే కూడా జామ్ అయి ఇళ్ళలోకి మురుగు నీరు వస్తుందని చెప్పారు. రోడ్డు ఆక్రమణ వల్ల బస్తీలోకి అంబులెన్స్ వంటి వాహనాలు రావడం లేదని ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన రంగనాథ్ రామ్‌నగర్‌కు రెవెన్యూ, జిహెచ్ఎసి రికార్డుల ప్రకారం ఈ బస్తీలో ఈ నాలా మార్గం ఎలా ఉందో ఆ ప్రకారం క్రియర్ చేయాలని, ఒక వేళ దానిపై కట్టడాలు రికార్డులు పరిశీలించి తొలగించాలని స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు. రోడ్డుకు సంబంధించి రికార్డులు పరిశీలించి ఏమైనా ఆక్రమణలను తొలగించాలని టౌన్‌ప్లానింగ్ అధికారి ఏసీపీ దేవేందర్‌ను ఆదేశించారు. డ్రైనేజీ, వర్షపునీరు, నీటిపైప్‌లైన్ సమస్యలను పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. గురువారం రికార్డులు పరిశీలించి శుక్రవారం యాక్షన్ ప్లాన్ చేపట్టాలని, ఇందుకు అవసరమైతే పోలీసు బందోబస్తును తీసుకోవాలని వివరించారు.

రామ్‌నగర్‌లో ఆకస్మికంగా పర్యటించి రికార్డులను పరిశీలిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

# వివిధ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమిటీలు

**-ఉత్తర్వులు జారీ చేసిన జిహెచ్ఎంసి కమిషనర్ అమ్రపాలి**

**హైదరాబాద్, ఆగస్టు 28,ప్రభాతవార్త:** గ్రేటర్ హైదరాబాద్‌లో నగర ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు జిహెచ్ఎంసి, హెచ్ఎండిఏకు చెందిన ఐదురుగురు అధికారులతో ఇంటిగ్రేటెడ్ ట్రాఫిక్ అండ్ రోడ్ మేనేజ్‌మెంట్ కానిస్ట్యూషన్ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు బల్దియా కమిషనర్ అమ్రపాలి బుధవారం ఆదేశాలు జారీ చేశారు. జిహెచ్ఎంసి అదనపు కమిషనర్ (ట్రాఫిక్ అండ్ ఐటి) కన్వీనర్‌గా వ్యవహరించే ఈ కమిటీలో ఈఎన్‌సి (జిహెచ్ఎంసి), ఎండీ హుమ్టా (జిహెచ్ఎంఏ), జాయింట్ కమిషనర్ (హెచ్ఎండీఏ), జోనల్ కమిషనర్ ఖైరతాబాద్ (జిహెచ్ఎంసి ) సభ్యులుగా ఉంటారు. ఈకమిటీ స్టడీ ఆఫ్ రియల్‌టైం ట్రాఫిక్ అప్‌డేట్స్, ఆన్‌బోర్డింగ్ ఆఫ్ సిస్టం, ట్రాఫిక్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ (టిఐఏ)ఫార్ములేషన్ ఆఫ్ పార్కింగ్ పాలసీ, జిఐఎస్ బేస్డ్ రోడ్ అండ్ అసెట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ వంటి కీలక పనులను పర్యవేక్షిస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

హైదరాబాద్ వార్త

# మీర్‌పేట్ కార్పొరేషన్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్

పర్యటించి పరిశీలన జరుపుతున్న హైడ్రా కమీషనర్

**-చెరువుల ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ల ఆక్రమణలపై ఆరా**
**-పలు కట్టడాల పరిశీలన... నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశం**

**సరూర్‌నగర్, ఆగస్టు 28 ప్రభాతవార్త:** హైదరాబాద్ మహానగరానికి ఆనుకొని ఉన్న బాలాపూర్ రెవెన్యూ మండలం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెరువులు, వాటి పరిసరాల్లో నిర్మాణమైన కట్టడాలను బుధవారం సాయంత్రం హైడ్రా కమీషనర్ రంగనాథ్ పరిశీలించారు. కార్పొరేషన్ పరిధిలోని చెరువులకు ఆనుకొని కబ్జాలు, అక్రమణలు చేశారని హైడ్రాకు అందిన ఫిర్యాదుల మేరకు ఆయన అధికారుల బృందంతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లెలగూడ చందన చెరువు, మీర్‌పేట్ మంత్రాల చెరువు, పెద్ద చెరువులను ఆయన పరిశీలించారు. ఈ మేరకు చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లలో నిర్మించినట్లుగా ఫిర్యాదులు వచ్చిన కట్టడాలను, నిర్మాణాలను, ఇళ్ళను, వ్యాపారానికి ఉపయోగించుకుంటున్న వాటిని ఆయన పరిశీలించారు. జిల్లెలగూడ చందన చెరువు సమీపంలో ఉన్న ఫంక్షన్ హాల్‌ను అదే విధంగా ఆర్‌సిఐ రోడ్డులో చెరువు ఎఫ్‌టిఎల్‌ను పూడ్చి వ్యాపారాలకు ఉపయోగిస్తున్న వాటిని, ఇటుక లారీల అడ్డాను కమీషనర్ పరిశీలించారు.

**నిర్మాణాల జాబితా ఇవ్వాలని అధికారులకు ఆదేశం**

పరిశీలన సందర్భంగా కమీషనర్ రంగనాథ్ అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. చెరువుల ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లలో నిర్మాణమైన వాటికి సంబంధించిన పత్రాలు, ఇంటి నెంబర్లు, అనుమతుల వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. ఈ మేరకు వాటిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హైడ్రాకు చెందిన అధికారుల బృందంతో పాటు మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిఇఇ వెంకన్న, మేనేజర్ చంద్రప్రకాశ్‌రెడ్డి, ఇరిగేషన్ ఎఇ జనార్ధన్, పలువురు కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్య చేసుకుంటానంటూ మహిళ బెదిరింపులు కలకలం

**-పోలీసులు వేధిస్తున్నారంటూ కుటుంబ సభ్యులు ఆందోళన**

**పంజగుట్ట, ఆగస్టు28 (ప్రభాతవార్త):** పోలీసులు వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యే శరణ్యమని ఓ మహిళ ఆత్మహత్యకు ప్రయత్నించి కలకలంరేపింది. వివరాల ప్రకారం..బంజారానగర్‌లో గతంలో ఓ మహిళ బెల్ట్ షాపు నడిపేది. బోరబండ పోలీసులు పలుమార్లు హెచ్చరించినా బెల్ట్ ఆపు నడుపుతుండడంతో పోలీసులు దాడి చేసి అరెస్ట్ చేశారు. తర్వాత షాపు నడపడం మానేసి వేరే వృత్తి చేసుకుంటుంది. అయితే తరచుగా పోలీసులు తనను వేధింపులకు గురి చేస్తున్నారని, తన ఇంటికి పోలీసులు వచ్చి బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ బుధవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబ సభ్యులు వారించి పోలీసులకు సమాచారం అందించారు.పోలీసుల వేధింపుల వల్లే ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

## అమీర్‌పేటలో కిడ్నాప్..మహారాష్ట్రలో నిందితుల పట్టివేత

**పంజగుట్ట, ఆగస్టు 28 (ప్రభాతవార్త):** తీసుకున్న అప్పు ఇవ్వనందుకు హైదరాబాద్ యువకుడిని కిడ్నాప్ చేసి మహారాష్ట్రకు తరలించిన సంఘటన పంజగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చాంద్రాయణగుట్టలో నివాసముండే జావీద్ మహారాష్ట్రకు చెందిన తన స్నేహితుడు షోయబ్ వద్ద లక్ష రూపాయలు గతంలో అప్పుగా తీసుకున్నాడు. తీసుకున్న డబ్బులు ఎంతకీ తిరిగి ఇవ్వకపోగా ఫోన్‌లు కూడా ఎత్తడంలేదు. దీంతో ఆగ్రహించిన షోయబ్ మహారాష్ట్రకు చెందిన తన స్నేహితులతో విషయం చెప్పి ప్లాన్ ప్రకారం కిడ్నాప్ చేశారు. ఈ నెల 23 వ తేదీన అమీర్‌పేట ప్రాంతంలో ఉన్నాడని తెలుసుకుని షోయబ్ తన స్నేహితులైన బబ్లూ, ఆరిఫ్, ఆజార్‌ల సాయంతో బలవంతంగా కారులో ఎక్కించుకుని మహారాష్ట్రకు తీసుకు వెళ్ళారు.అక్కడ నుండి జావీద్ కుటుంబ సభ్యులకు ఫోన్‌చేసి డబ్బులు ఇస్తేనే వదిలిపెడతామని కుటుంబ సభ్యులకు తెలిపారు. ఆజాద్ కుటుంబ సభ్యులు వెంటనే ఈ విషయమై పంజగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు, కేసునమోదు చేసుకున్న పోలీసులు సీసీ పుటేజీలను పరిశీలించి పంజగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలోనే కిడ్నాప్ జరిగిందని రూఢీ చేసుకున్నారు. వెంటనే ప్రత్యేక బృందాన్ని మహారాష్ట్రకు పంపి షోయబ్ బందీగా ఉన్న జావీద్‌ను విడిపించి షోయబ్ అతని స్నేహితులను అరెస్ట్ చేశారు. బుధవారం వీరి నలుగురినీ రిమాండ్‌కు తరలించారు. వీరి వద్ద నుండి నాలుగు చరవాణులను, కిడ్నాప్‌కు ఉపయోగించిన కారును స్వాధీనం చేసుకున్నారు.

## ఫర్నిచర్ షాపుల్లో అగ్నిప్రమాదం..ఆస్తినష్టం

**బేగంబజార్,ఆగస్టు28ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు మంటలంటుకుని ఫర్నిచర్‌షాపు పెద్ద ఎత్తున్న ఆస్తినష్టం సంభవించిన సంఘటన మంగళ్‌హాట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సీతారాబాగ్‌లో చోటు చేసుకుంది.పోలీసుల కథనంప్రకారం...మల్లేపల్లి ప్రాంతానికి చెందిన పైజాన్ సీతారాంబాగ్‌లో ఫర్నిచర్ వర్క్‌షాపు నిర్వహిస్తున్నాడు. అయితేబుధవారం అర్ధరాత్రి సమయంలో అక్కసాత్తుగా ఫర్నిచర్ షాపును మంటలు రావడం కనిపించింది.వెంటనే స్థానికులు గమనించిన పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని అగ్నిమాపకదళానికి సమాచారం అందించారు.అప్పటికే ఉవ్వెత్తున్న ఎగిసి పడుతున్న మంటలను అదుపులోకి తెచ్చేందుకుగానుపైరింజన్లు రావడంతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.సుమారు మూడు గంటల పాటు సంఘటనా స్థలానికి చేరుకున్న నాలుగు పైరింజన్లు మంటలను ఆర్పివేశారు. అదృష్టావశాత్తు ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదు.పరిసర ప్రాంతాలల్లో ఉన్న వారిని ఖాళీ చేయించారు.అయితే అగ్నిప్రమాదంలో గణనీయమైన ఆస్తినష్టం సంభవించింది.సుమారు 10నుంచి 12లక్షల వరకు ఉంటుందని అంచనా వేశారు. ప్రక్కనే ఉన్న బ్రైల దొడ్డిలోనికాపాడారు.టిఫిన్ ఉన్న సిలిండర్లను తీసివేశారు.ఘోర ప్రమాదం నుంచి తప్పించారు.ఈ కేసును మంగళ్‌హాట్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## వాహనం అడ్డుపెట్టి...అడిగితే అద్దాలు పగలగొట్టి..

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 28 ప్రభాతవార్త** అదివేగంగా కారును నడిపి ముందుకుతెచ్చి ఆపి ఎంతకూ తీయనపోవడంతో ఇదేమని ప్రశ్నించిన వ్యక్తికారుపై దాడీచేసి కారు అద్దాలు పగలగొట్టిన సంఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బుధవారం ఉదయం బీరప్పనగర్ టర్నింగ్‌వద్ద ప్రయాణికులతో స్విఫ్ట్ డిజైర్ కారులో ప్రయాణీకులతో ముందుకు వెళుతుంది. అదేసమయంలో ఎక్సెల్‌సిక్స్‌కారు ముందుకువచ్చి అడ్డంగా నిలిపారు. ఎంతకు కారు ముందుకు పోకపోవడంతో స్విఫ్ట్‌డిజైర్ డ్రైవర్ గోపీకృష్ణయాదవ్ ఇదేమని అడిగితే స్విఫ్ట్‌డిజైర్ కారుపై దాడీచేసి అద్దాలు పగలగొట్టి ఎం చేసుకుంటావో చేసుకో అనిబెదిరించి వెళ్లిపోయాడు. దీనితో ప్రాయణీకులు, వాహనదారులు ఆందోళనచెంది తేరుకునేలోపే ఎక్స్‌ఎల్‌సిక్స్‌కారు నిర్వాహకులు కారుతీసుకుని పారిపోయాడు. స్విఫ్ట్‌డిజైర్ కారు నిర్వాహకులు గోపికృష్ణయాదవ్ జీడిమెట్ల పోలీసులను ఆశ్రయించాడు. ఈమేరకు జీడిమెట్ల సబ్‌ఇన్‌స్పెక్టర్ నాయుడు కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నారు.

# గాయత్రి మంత్రం పరబ్రహ్మ స్వరూపం

**- గరికపాటి నరసింహారావు.**

గరికపాటి నరసింహారావు దంపతులను సన్మానిస్తున్న దేవర వంశీ.

**మెహిదీపట్నం, ఆగస్టు 28, ప్రభాతవార్త :** గాయత్రి మంత్రం పరబ్రహ్మ స్వరూపం, మోక్షపదానిస్తుందని పద్మశ్రీ, మహా సహస్రావధాని గరికపాటి నరసింహారావు అన్నారు. గాయత్రీ మంత్రంలోని 24 బీజాక్షరాలలో 24 దేవతలున్నారన్నది మన పెద్దల మాట, అందుకే గాయత్రీమంత్రానికి అంతటి ప్రాముఖ్యత ఉందన్నారు. గుడిమల్కాపూర్ తాళ్లగడ్డ ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రావణమాసాన్ని పురస్కరించుకొని శ్రీగాయత్రీ మాత విశిష్టత అనే అంశంపై ప్రవచం చేయడం జరిగింది. కార్యక్రమానికి గరికపాటి నరసింహారావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రవచనాలను వినిపించారు. గాయత్రి మంత్రం దైవిక జ్ఞానాన్ని మరియు తత్వాన్ని పొందడానికి ప్రేరణ ఇస్తుందన్నారు. ఇది జ్ఞాన, వృద్ధి, మానసిక శాంతి మరియు దైవిక సాన్నిహిత్యాన్ని పొందేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఆధ్యాత్మిక అభివృద్ధి కోసం, జీవితాన్ని మెరుగుపరచడానికి మరియు ధ్యానానికి ఉపకారమయ్యే శక్తిని ప్రేరేపిస్తుందని తెలిపారు. గాయత్రి జపం మోక్షమునకు అర్హమైనదని, తల్లినిమించిన దైవం లేదన్నారు. సర్వసుఖాలను అందించడంతో పాటు పంచప్రాణాలు, మనస్సు, బుద్ధి దశేంద్రియాలు సూక్ష్మ శరీరానికి ఉన్నాయని, ఇవి సుఖానికి, దు:ఖానికి సాదనంగా ఉంటాయన్నారు. క్షణికమైన ప్రాపంచిక సుఖాలకోసం కాక భక్తి, శ్రద్ధ వీటితో గ్రాయత్రీని ధ్యానించి సంసారమనే సముద్రాన్ని దాటవచ్చన్నారు. అనంతరం బిజెపి కార్వాన్ నియోజకవర్గ యువ నాయకులు దేవర వంశీ గరికపాటి దంపతులకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రవచాలను శ్రద్ధగా విన్నారు.

## గణేష్ నవరాత్రి,మిలాద్-ఉన్-నబీ ఉత్సవాలు

**-శాంతి సంక్షేమ సంఘాల ప్రతినిధులతో సమావేశం**

సమావేశంలో పాల్గొన్న కమిషనర్ కొత్త కోట శ్రీనివాస్ రెడ్డి,శాంతి సంక్షేమ సంఘాల ప్రతినిదులు

**చార్మినార్,ఆగష్టు 28 ప్రభాతవార్త :** గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబీ సందర్భంగా హైదరబాద్ నగర పోలీస్ కమిషనర్ కొత్త కోట శ్రీనివాస్‌రెడ్డిబుధవారం బంజారాహిల్స్ టిజిసి,సిసిలో సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటిల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిసనర్‌కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ గణేష్ నవరాత్రి,మిలాద్-ఉన్-నబీ ఉత్సవాలను పురస్కరించుకుని గట్టి బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.హైదరాబాద్ నగరానికి ఎంతో ఖ్యాతి ఉందని,సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ ప్రతినిధులు ఆల్ జోన్లకు చెందిన సభ్యులు తమ పూర్తి సహకారాన్ని అందించాలనిపోలీస్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి తెలియజేశారు.ఈ సమావేశంలో నగర శాంతి భద్రతల అదనపు కమిషనర్ విక్రం సింగ్ మన్,ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ పి.విశ్వ ప్రసాద్, ఎస్‌బి సిటీ డిసిపి ఎస్.చైతన్య కుమార్,దక్షిణ మండలం డిసిపి స్నేహ మెహ్రా,ఆల్ జోన్స్ సెంట్రల్ అండ్ పీస్ వెల్ఫేర్ కమిటి ప్రధాన కార్యదర్శి శ్ర

## రథోత్సవాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాజాసింగ్

**గోషామహల్,ఆగస్టు 28 ప్రభాతవార్త:**

భాగ్యనగర్ శ్రీకృష్ణజన్మాష్టమి ఉత్సవ సమితి ఉస్మాన్‌షాహి ఆధ్వర్యంలోఅంగరంగ వైభవంగా కృష్ణభగవానుడికి గోషామహల్ నియోజకవర్గం బిజెపిశాసనసభ్యులు టి.రాజాసింగ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు చేసి రథోత్సవ శోభయాత్రను ప్రారంభించారు.బేగంబజార్ కార్పొరేటర్ గొంటి శంకర్‌యాదవ్, హైదరాబాద్ పార్లమెంట్ బిజెపి ఇన్‌చార్జ్ మాధవిలత,కాంగ్రెస్ నాయకులు పి.సంతోష్‌గుప్త తదితరులు ప్రత్యేక పూజలు చేశారు.జంగల్ విరోభా దేవాలయం నుంచి ప్రారంభమైన గౌలిగూడ చమన్,ఉస్మాన్‌షాహి,జాంబాగ్‌లోని యాదవసంఘం వరకు కొనసాగింది.ఈవేడుకల్లో రాధకృష్ణున్ని ప్రతిమలు చూడ ముచ్చటగా కనిపించాయి.శోభయాత్రలో ముందు వరుసలో వినాయక ప్రతిమ,అమ్మవారు.భక్తులను ఎంతో ఆకట్టుకుంది .కేరళ నుంచి వచ్చిన బ్యాండ్‌మేళాలు,మంగళ వ్యాయిదాలు మధ్య, మహిళ కొలోహటల మధ్య శోభయాత్ర కొనసాగింది.ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవ సమి తి నిర్వాహకులు బోయిని వెంకటేష్‌యాదవ్, జె.సంతోష్ యాదవ్, సందీప్‌యాదవ్,ఎస్.శ్రీశైలంయాదవ్,ఎన్.దిలిప్‌యాదవ్,బి.కపిల్‌యాదవ్,జె.హరిష్,జి.రవియాదవ్,బి.జశ్వంత్‌యాదవ్,యాదవులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

## ఉస్మానియా దంత వైద్య కళాశాల ప్రిన్సిపల్‌గా ప్రొఫెసర్ ఎస్.ఎస్.యాదవ్

**బేగంబజార్,ఆగస్టు 28ప్రభాతవార్త:** ఉస్మానియా ప్రభుత్వ దంతవైద్య కళాశాల ప్రిన్సిపల్‌గా ప్రొఫెసర్‌గా ఎస్.ఎస్‌యాదవ్ నియమితులయ్యారు.ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్.ఎస్.ఎస్ యాదవ్‌ను నియమిస్తూ ఉత్తర్వులుజారీ చేశారు.ప్రస్తుత దంత వైద్య కళాశాల కన్జర్వేటర్ విభాగాధిపతిగా విధులు నిర్వహిస్తున్న యాదవ్ దాదాపుగామూడు దశాబ్దాలుగా విధులను నిర్వహిస్తున్నారు.సీనియర్ ప్రొఫెసర్‌గా వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్ ఎస్.ఎస్‌యాదవ్‌ను నియమించడంతో ఆసుపత్రిలోని వివిధ విభాగాల వైద్యులు సిబ్బంది ఆయనను కలిసి పుష్పగుచ్చాలు అందచేశారు.భాద్యతలు చేపట్టిన ఎస్.ఎస్.యాదవ్ మాట్లాడుతూ దంత సంబంధిత సమస్యలతో ఆసుపత్రికివచ్చే రోగులకు నాణ్యమైన వైద్యసేవలు అందించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు.తెలుగు రాష్ట్రాల్లోనే దంతసేవలు అందిస్తున్న పెద్దా ఆసుపత్రిగా ఖ్యాతిగాంచిన ఉస్మానియా దంత వైద్య కళాశా లలో బిడిఎస్,ఎండిఎస్‌వైద్య విద్యార్థులకు నాణ్యమైన విధ్యాబో ధన అందించేందుకు వీలుగా చర్యలు తీసుకుంటామన్నారు. దంత వైద్యకళాశాలలోని సీనియర్ వైద్యుల సలహాలు,తీసుకుంటానన్నారు.

## సమస్య పరిష్కారానికి కృషి : కార్పొరేటర్

**నాచారం, ఆగస్టు 28 ప్రభాతవార్త:**

నాచారం కార్తికేయనగర్ స్ట్రీట్ నెం.10 లో రోడ్డు సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ పేర్కొన్నారు. స్థానికుల ఫిర్యాదు మేరకు ఇంజనీర్ రూప, ఇంచార్జి అసిస్టెంట్ ఏఈ స్రవంతితో కలిసి కార్తికేయ నగర్ స్ట్రీట్ నెం.10లో పర్యటించారు. వివిద కారణాల వల్ల సుమారు 40 మీటర్ల తక్కువ రోడ్డు వేస్తుండటంతో కాలనీ వాసులు ఆందోళనకు గురై పనులను ఆపివేయించారు. దీంతో స్థానికుల ఫిర్యాదుతో తాను ఇక్కడికి రావడం జరిగిందని కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ పేర్కొన్నారు.దీంతో తాను సమస్యను తెలుసుకునేందుకు తాను ఇక్కడికి రావడం జరిగిందన్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి మిగిలిన 40 మీటర్ల మేరకు కూడా రోడ్డును వేయాలని ఆదేశించడం జరిగిందన్నారు.త్వరలో మొత్తం రోడ్డును ఎట్టిపరిస్థితిలో కూడా వేసే విదంగా చూస్తానని స్థానికులకు కార్పొరేటర్ హామినిచ్చారు.

## నేడు రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ క్రీడల దినోత్సవ వేడుకలు

**సైఫాబాద్, ఆగస్టు 28 ప్రభాతవార్త:** దేశంలో ఏ రాష్ట్రం నిర్వహించలేనంత విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వైభవంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని స్పోర్ట్స్ అథారిటి ఛైర్మన్ కే.శివసేనారెడ్డి తెలిపారు. బుధవారం ఎల్‌బి స్టేడియంలో 'ఫిఫా ఇంటర్ కాంటినెంటల్ ఫుట్ బాల్ 2024' పోస్టర్, బ్రోచర్‌ను ఆవిష్కరించిన సందర్భంగా ఆయనతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారు జితేందర్‌రెడ్డితో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ఈ నెల 29 జాతీయ క్రీడల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని పలు జిల్లాల్లో క్రీడా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ఇందులో భాగంగా గురువారం గచ్చిబౌలి స్టేడియంలో జాతీయ క్రీడా దినోత్సవ నిర్వహణ ఘనంగా జరుగుతుందన్నారు. 33 జిల్లా కేంద్రాల్లో యువజన శాఖ నిర్వహణలో ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవ వైభవం నిర్వహించాలని ఈ మేరకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు జాతీయ క్రీడా ఉత్సవాలను ప్రోత్సహించాలని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పోస్టర్లు, టీ షర్టులను ఆవిష్కరించారని కే.శివసేనారెడ్డి వివరించారు. గచ్చిబౌలి స్టేడియంలో గురువారం ఇంటర్ కాంటినేంటల్ ఫిఫా కప్ 2024కు హైదరాబాద్ నగరం ఆతిథ్యం ఇవ్వబోతున్నదని, ఇండియా మారిషన్ దేశాల మధ్య సెప్టెంబరు 3, 6, 9 తేదీలలో జరగబోయే ఈ పోటీలకు తమ సంస్థ అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నదన్నారు. జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని రానున్న రోజుల్లో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పోటీలకు హైదరాబాద్ నగరం వేదిక కాబోతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి జి.పాల్గుణ, డిప్యూటి డైరెక్టర్లు అనురాధ, చంద్రారెడ్డి, రవీందర్, శ్రీలత, సూర్యలత, సుజాత, ఇంజనీర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కే.శివసేనారెడ్డి, జితేందర్‌రెడ్డి తదితరులు

### సన్మార్గ దిక్సూచి సంజవెలుగు సాంఘిక నాటకం

సంజవెలుగు సమకాలీన సాంఘిక నాటకంలో దృశ్యం

**రవీంద్రభారతి, ఆగస్టు 28 ప్రభాతవార్త :** ఆధునిక యాంత్రికయుగంలో మానవ ప్రేమ, ఆత్మీయానురాగాలను మృగ్యంచేస్తూ పిల్లలకు తల్లిదండ్రుల ఆస్తిపాస్తులు ఆదాయం మీద ఉన్న శ్రద్ధ వారి ఆలనా పాలనా మీద కొరవడి పనిమనుషులకన్నా హీనంగా చూస్తూ అనాధాశ్రమాల్లో వదిలేసే సంస్కృతిని నివారించి జీవన సంధ్యాకాలంలో వారికి వెలుగునింపి వికృతిలో పయనిస్తున్న నేటి సమాజాన్ని ప్రకృతిలోకి నడిపించేందుకు చేసిన ప్రయత్నమే సంజవెలుగు సమకాలీన సాంఘిక పద్యనాటకమని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి అన్నారు. ప్రముఖ సాంస్కృతిక హైదరాబాద్ సంస్థ రసరంజని ఆధ్వర్యంలో రవీంద్ర భారతి ప్రధాన మందిరంలో తడకమళ్ళ రామచందర్ రావు రచన, డా. వెంకట్ గోవాడ దర్శకత్వం, ఆయా పాత్రధారులు శ్రీనివాసరావు, సురభి వెంగమాంబ, భాగి శివశంకరశాస్త్రి, సురభి ప్రభావతి, మురళి, నాగేశ్వర రావు, శ్యామ్‌ప్రసాద్, పుండరీకి, బి.ఎల్.లక్ష్మీశ్రీరాం తదితరుల అద్భుత నటనలో రూపొందిన సంజవెలుగు నాటకం శ్రీకళానికేతన్ హైదరాబాద్ వారి సమర్పణలో అద్భుతంగా ప్రదర్శింపబడి అశేష వీక్షకులమన్ననలు, ప్రశంసలందుకుంది. చివరిగా కళాకారులను ఘనంగా సన్మానించారు.

### జర్నలిజంలో నిజాయితీగా పనిచేసిన వ్యక్తి దత్తాత్రి

**-మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**

**హైదరాబాద్, ఆగస్టు 28,ప్రభాతవార్త:** జర్నలిజంలో నిజాయితీగా పనిచేసిన వ్యక్తి బిట్ల దత్తాత్రి అని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో దత్తాత్రేయ సన్నిహితులు, స్నేహితుల ఆధ్వర్యంలో ప్రథమ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. దీనికి మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, టియూడబ్ల్యూజే ఐజేయూ రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీతో పాటు పలువురు ప్రముఖులు హాజరై దత్తాత్రేయ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా జర్నలిజంలోఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్‌నేత ఎంఎన్ శ్రీనివాస్‌రావు, సీనియర్ పాత్రికేయులు గడ్డం నరసింహారావు, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు వేణుగోపాల్ నాయుడు, సంయుక్త కార్యదర్శి చిలుకూరి హరిప్రసాద్, కోశాధికారి రాజేష్, హెచ్‌యుజే నగర అధ్యక్షులు శంకర్, మారుతీ సాగర్, అబ్బయ్యగౌడ్, చారి, బొల్లం శ్రీనివాస్, వీరారెడ్డి, శ్యాంసుందర్‌లతోపాటు దత్తాత్రేయ సతీమణి నిర్మల కూతుళ్లు శ్రావణి, హరిణి పాల్గొన్నారు.

## బహుముఖ ప్రజ్ఞాశాలి సంజయ్ కల్చరల్ ఎక్సలెంట్ : పద్మశ్రీ డా. శోభారాజు

**రవీంద్రభారతి, ఆగస్టు 28 ప్రభాతవార్త :** యుక్తవయస్సు నుండి సంజయ్ కిషోర్ కళారంగంలో సినీ, కళలు, కళాకారులకు చేస్తున్న నిరంతర విశిష్టసేవలకు తన జీవితాన్ని అంకితం చేయడం అనితరసాధ్యమన్న అన్నమాచార్య భావనావాహిని వ్యవస్థాపకురాలు పద్మశ్రీ డా. శోభారాజు అలాంటి కల్చరల్ ఎక్సలెంట్‌ను అభినందన కల్చరల్ ఎక్సలెన్సీ అవార్డ్ 2024తో సత్కరించడం ఎంతో సబబుగా ఉందని సంస్థ అధ్యక్షురాలు అభినందన ఇ.భవానిని ప్రశంసించారు. ముఖ్యంగా తెలుగు సినీరంగానికి సంబంధించిన సమాచారం, ఫోటోలు సేకరించడం, రికార్డు, డాక్యుమెంటేషన్, పుస్తకరూపం తేవడంలో సంజయ్ తనకుతానే సాటిని, సేకరణలో కలెక్షన్‌కింగ్ అని అభివర్ణించారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో అభినందన సంస్థ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి డా. ఇ.భవాని నిర్వహణలో ప్రముఖ రచయిత్రి నందమూరి లక్ష్మీపార్వతి సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పద్మశ్రీ డా. శోభారాజు విశిష్ట అతిథులు డా. మామిడిహరికృష్ణ, తనికెళ్ళభరణి, రేలంగి నరసింహారావు, సంస్థ సంయుక్త కార్యదర్శి డా. జి.శోభాపేరిందేవి తదితరులతో కలిసి బహుముఖ ప్రజ్ఞాశీలి. సంగమం ఫౌండేషన్ అధ్యక్షుడు సంజయ్ కిషోర్‌ను ఘనంగా సత్కరించి తెలుగు సంస్కృతి, రంగస్థల, సినీ, నృత్య సాహిత్య సాంస్కృతిక కళారంగాలకు అందించిన సేవలకు గుర్తింపుగా అభినందన కల్చరల్ ఎక్సలెన్సీ అవార్డు 2024ను బహూకరించి శుభాభినందనలు తెలిపారు. అనంతర అతిథులు కళారంగానికి సంజయ్ కిషోర్ చేసిన, చేస్తున్న సేవలను గుర్తుచేసి కొనియాడారు.

కల్చరల్ ఎక్సలెన్సీ అవార్డుతో సంజయ్‌కిషోర్‌ను సత్కరిస్తున్న శోభారాజు, లక్ష్మీపార్వతి, భవాని, తనికెళ్ళ, హరికృష్ణ, రేలంగి

## బండ్లగూడ కార్పొరేషన్‌లో బిఆర్ఎస్‌ను తిరుగులేని శక్తిగా నిలుపుతా

**- బిఆర్ఎస్ అధ్యక్షుడు రావులకోళ్ల నాగరాజు**

**నార్సింగి, ఆగస్టు 28 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా సీనియర్ నాయకుడు రావులకోళ్ల నాగరాజు నియమితులయ్యారు. జిల్లా అధ్యక్షులు కిషన్‌రెడ్డి ఇచ్చిన నియామక పత్రంను మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా నాగరాజు అందుకున్నాడు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధినాయకత్వం ఏ ఆదేశం ఇచ్చినా బండ్లగూడ కార్పొరేషన్‌లో విజయవంతం చేస్తామని తెలిపారు. నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను ఇచ్చిన సబితారెడ్డి, కార్తిక్‌రెడ్డి, కిషన్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. బండ్లగూడలో కొంత మంది నాయకులు పార్టీ మారారని, కార్యకర్తలు అలాగే ఉన్నారని, వారిలో నుంచి కొత్త నాయకులను తయారు చేసుకుంటామన్నారు. గతంలో కంటే పటిష్టంగా బిఆర్ఎస్‌ను తయారు చేస్తామని, వచ్చే అన్ని ఎన్నికల్లో తమ సత్తాను చాటుకుంటామని స్పష్టం చేశారు. పార్టీ ఇచ్చిన గుర్తింపుతోనే కార్పొరేటర్ పదవులు అనుభవిస్తున్నామని, కారు గుర్తుపై ప్రజలు ఓట్లేస్తేనే ప్రజా ప్రతినిధులుగా చెలామణి అవుతున్నామని తెలిపారు. మాకు గుర్తింపునిచ్చిన నాయకులు, పార్టీలోనే ఉంటూ పార్టీ కోసం రేయింబవళ్లూ కష్టపడుతామన్నారు. సబితారెడ్డి, కార్తిక్‌రెడ్డిలు అన్ని వేళలా అండగా నిలుస్తామని భరోసా కల్పించారని, ప్రతీ గ్రామంలో తిరిగి ఉత్సాహవంతులతో నూతన కమిటీలను వేసి, పార్టీని భూత్ స్థాయి నుంచి పటిష్టం చేసుకుంటూ వస్తామన్నారు. అలాగే కార్పొరేటర్ రవీందర్‌రెడ్డికి బండ్లగూడ కార్పొరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యలు ఇచ్చారు. అధ్యక్షుడితో కలిసి బిఆర్ఎస్‌ను తిరుగులేని శక్తిగా తయారు చేస్తామని రవీందర్‌రెడ్డి స్పష్టం చేశారు.

బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షుడిగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నుంచి నియామక పత్రంను అందుకుంటున్న రావులకోళ్ల నాగరాజు.

## స్థానిక సంస్థల్లో సగరులకు అన్నిపార్టీలు అధికసీట్లు కేటాయించాలి

**-సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర**

**హైదరాబాద్, ఆగస్టు 28,ప్రభాతవార్త:** తెలంగాణలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు సగరులకు తగిన ప్రాధాన్యత ఇచ్చి సీట్లు కేటాయించాలని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమవేశంలో వచ్చే నెల 4న బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో నిర్వహించబోయే తెలంగాణ సగరుల రాజకీయ చైతన్య సదస్సుకి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో కొంత మేరకు సగరులకు కొన్ని జీవోల ద్వారా న్యాయం జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వం రాజకీయంగా అవకాశం కల్పించి సగరులను ప్రోత్సహించాలని కోరారు. ఆర్థికంగా వెనకబాటుకు గురైన తమకు నామినేటెడ్ పదవుల్లో సైతం అవకాశం కల్పించడం తోపాటు సగర ఫెడరేషన్‌గా మార్చి చైర్మన్‌తోపాటు డైరెక్టర్ పదవులను కల్పించాలని విన్నవించారు. అలాగే వివిధ రాజకీయ పార్టీల్లో కొనసాగుతున్న సగరులను ఆయా రాజకీయ పార్టీలు గుర్తించి స్థానికంగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ సగర ఆత్మగౌరవ భవన్ ట్రస్ట్ చైర్మన్ మారుతీసాగర్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధినాయకుడు రాహుల్‌గాంధీ ఇచ్చిన మాట ప్రకారం కామారెడ్డిలో చేసిన బిసి డిక్లరేషన్‌ను అనుసరించి బిసిలకు 42శాతం రిపజర్వేషన్లు స్థానిక సంస్థల్లో కల్పించాలని కోరారు. తద్వారా ఇట్లాంటి చిన్నకులాలకు రాజకీయంగా అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం మాట్లాడుతూ సగర చైతన్య సదస్సులో తెలంగాణ రాష్ట్రంలోని 33జిల్లాలకు చెందిన వివిధ రాజకీయ పార్టీల్లో కొనసాగుతున్న సగరులందరూ పాల్గొననున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో సగర సంఘం ముఖ్యసలహాదారులు ఆర్.బి ఆంజనేయులు, కెపి రాములు, చిలుక సత్యం, మర్క సురేష్, రవి, అస్కాని వెంకటస్వామి,సూర జయమ్మ, పాల్గొన్నారు.

## కార్మికుల శ్రమ వల్లనే కార్పొరేషన్‌లో పరిశుభ్రత

**- బండ్లగూడ కార్పొరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్**

**నార్సింగి, ఆగస్టు 28 ప్రభాతవార్త :** కార్మికుల శ్రమ వల్లనే బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిశుభ్రంగా ఉందని మేయర్ లతా ప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్ రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం కార్పొరేషన్ కార్యాలయం వద్ద కార్మికులందరికి దుస్తులు, నూనెలు, సబ్బులు, గ్లౌజ్‌ల, చెప్పులు, దుప్పట్లు, షూజ్‌లు, టవల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు నిత్యం రోడ్లు, డ్రైనేజీలు శుభ్రపరుస్తుండడం వల్లనే చెత్త సకాలంలో తొలగించబడి, అంటు వ్యాధులకు దూరంగా ఉంటున్నామన్నారు. ఎండ,వాన, చలిలను లెక్క చేయకుండా ప్రతీరోజు ఉదయం ఆరు గంటలకే విధుల్లో చేరి పోయే కార్మికులను చిన్న చూపు చూడవద్దని, సరైన గౌరవంను ఇవ్వాలని సూ చించారు. వారు ఒక్క వారం విధులకు దుమ్మా కొడితే రోడ్లన్నీ కంపు కొడుతూ యని, వ్యాధులను కలిగించే వైరస్‌లు, బ్యాక్టీరియాలు మనపై దాడి చేసి రోగాల పాలు చేస్తాయన్నారు. మంచినీటిని, కరెంటును సకాలంలో సరఫరా చేయడం వల్లనే ప్రజలంతా ఇబ్బందులు లేకుండా ఉంటున్నారన్నారు. కార్మికుల సంక్షేమం కోసం మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు మావంతు కృషి చేస్తామని మేయర్ లతాగౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డిలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్పో రేటర్లు తలారి చంద్రశేఖర్, రవీందర్‌రెడ్డి, అస్లాం, రాము, ప్రశాంత్ పాల్గొన్నారు.

కార్మికులకు దస్తులు, నూనెలు, సబ్బులు, గ్లౌజ్‌ల సెట్‌ను అందజేస్తున్న మేయర్, డిప్యూటీ మేయర్లు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 54-20-1B/3F/U6, 3వ అంతస్తు, కెఫ్‌నీ మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, విజయవాడ-520008, ఎన్.టి.ఆర్.జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ లోని రూల్ 8 (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.**

టు, తేది: 14-08-2024

**1. ఋణగ్రహీతల పేర్లు చిరునామా: శ్రీ మంచికట్ల ప్రమోద్ కృష్ణ,** తండ్రి: వెంకట స్వామి, ఫ్లాట్ నెం.డి 402, మ్యాట్రిక్స్ ఫ్లోరెన్స్, ఎనికేపాడు నుండి తాడిగడప బైపాస్ రోడ్డు, కానూరు రూరల్, విజయవాడ-521137, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్. **వేరొక చిరునామా:** ఫ్లాట్ నెం.85, రోడ్డు నెం.72, ఆంధ్రాబ్యాంక్ దగ్గర, ప్రషాసన్ నగర్, షేక్ పేట, జూబ్లిహిల్స్, హైదరాబాద్-500033. **హామీదారులు: 1) శ్రీ మంచికట్ల వెంకటస్వామి,** తండ్రి: శ్రీ కిష్టయ్య, హెచ్ నెం.19-8-289, లక్ష్మీ నగర్, రామగుండం, గోదావరిఖని, మారేడుపాక, కరీంనగర్, తెలంగాణ-505209. **2) శ్రీమతి మంచికట్ల పుష్ప లత,** భర్త: వెంకట స్వామి, హెచ్ నెం.19-8-289, లక్ష్మీ నగర్, రామగుండం, గోదావరిఖని, మారేడుపాక, కరీంనగర్, తెలంగాణ-505209. **3) శ్రీమతి మంచికట్ల స్మృతి @ అమూర్ స్మృతి,** ఫ్లాట్ నెం.85, రోడ్డు నెం.72, ఆంధ్రాబ్యాంకు దగ్గర, ప్రషాసన్ నగర్, షేక్ పేట, జూబ్లిహిల్స్, హైదరాబాద్-500033. **4) శ్రీ మంచికట్ల సాయిరామ్ కృష్ణ,** తండ్రి: వెంకట స్వామి, ఫ్లాట్ నెం.85, రోడ్డు నెం.72, ఆంధ్రాబ్యాంకు దగ్గర, ప్రషాసన్ నగర్, షేక్ పేట, జూబ్లిహిల్స్, హైదరాబాద్-500033. **5) శ్రీ మంచికట్ల మనోజ్ కృష్ణ,** తండ్రి: వెంకట స్వామి, ఫ్లాట్ నెం.85, రోడ్డు నెం.72, ఆంధ్రాబ్యాంకు దగ్గర, ప్రషాసన్ నగర్, షేక్ పేట, జూబ్లిహిల్స్, హైదరాబాద్-500033. **6) శ్రీమతి మమతాశెట్టి,** భర్త: డా.బియ్యార్ హర్ష, 2-2-23/22/సి, రెండవ అంతస్తు, మారుతి నివాస్, డిడి కాలనీ, భాగ్ అంబర్‌పేట, అంబర్‌పేట-500013. **7) శ్రీమతి సృజన రామచంద్రం,** భర్త: ప్రమోద్ కృష్ణ, ఫ్లాట్ నెం.85, రోడ్డు నెం.72, ఆంధ్రాబ్యాంక్ దగ్గర, ప్రషాసన్ నగర్, షేక్ పేట, జూబ్లిహిల్స్, హైదరాబాద్-500033.

**సర్ / మేడమ్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలేసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది.25-02-2022న** జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.15-06-2021** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.2,94,89,954/-** (అక్షరాల రెండు కోట్ల తొంభై నాలుగు లక్షల ఎనభై తొమ్మిది వేల తొమ్మిది వందల యాభై నాలుగు రూపాయలు మాత్రమే) + కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

**2. ఋణగ్రహీతల పేర్లు చిరునామా: శ్రీమతి మంచికట్ల పుష్ప లత,** భర్త: వెంకట స్వామి, ఫ్లాట్ నెం.డి 402, మ్యాట్రిక్స్ ఫ్లోరెన్స్, ఎనికేపాడు నుండి తాడిగడప బైపాస్ రోడ్డు, కానూరు రూరల్, విజయవాడ-521137, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్. **వేరొక చిరునామా:** హెచ్ నెం.19-8-289, లక్ష్మీ నగర్, గోదావరిఖని, రామగుండం, మారేడుపాక, కరీంనగర్ జిల్లా, తెలంగాణ-505209. **హామీదారులు: 1) శ్రీ మంచికట్ల వెంకటస్వామి,** తండ్రి: కిష్టయ్య, హెచ్ నెం.19-8-289, లక్ష్మీ నగర్, రామగుండం, గోదావరిఖని, మారేడుపాక, కరీంనగర్, తెలంగాణ-505209. **2) శ్రీమతి మంచికట్ల స్మృతి @ అమూర్ స్మృతి,** ఫ్లాట్ నెం.85, రోడ్డు నెం.72, ఆంధ్రాబ్యాంకు దగ్గర, ప్రషాసన్ నగర్, షేక్ పేట, జూబ్లిహిల్స్, హైదరాబాద్-500033. **3) శ్రీ మంచికట్ల ప్రమోద్ కృష్ణ,** తండ్రి: వెంకట స్వామి, ఫ్లాట్ నెం.526, లాన్సమ్ గ్రీన్స్, మాధవధార, విశాఖపట్నం-530007. **వేరొక చిరునామా:** ఫ్లాట్ నెం.85, రోడ్డు నెం.72, ఆంధ్రాబ్యాంక్ దగ్గర, ప్రషాసన్ నగర్, షేక్ పేట, జూబ్లిహిల్స్, హైదరాబాద్-500033. **4) శ్రీ మంచికట్ల సాయిరామ్ కృష్ణ,** తండ్రి: వెంకట స్వామి, ఫ్లాట్ నెం.85, రోడ్డు నెం.72, ఆంధ్రాబ్యాంకు దగ్గర, ప్రషాసన్ నగర్, షేక్ పేట, జూబ్లిహిల్స్, హైదరాబాద్-500033. **5) శ్రీ మంచికట్ల మనోజ్ కృష్ణ,** తండ్రి: వెంకట స్వామి, ఫ్లాట్ నెం.85, రోడ్డు నెం.72, ఆంధ్రాబ్యాంకు దగ్గర, ప్రషాసన్ నగర్, షేక్ పేట, జూబ్లిహిల్స్, హైదరాబాద్-500033. **6) శ్రీమతి మమతాశెట్టి,** భర్త: డా.బియ్యార్ హర్ష, 2-2-23/22/సి, రెండవ అంతస్తు, మారుతి నివాస్, డిడి కాలనీ, భాగ్ అంబర్‌పేట, అంబర్‌పేట-500013. **7) శ్రీమతి సృజన రామచంద్రం,** భర్త: ప్రమోద్ కృష్ణ, ఫ్లాట్ నెం.85, రోడ్డు నెం.72, ఆంధ్రాబ్యాంక్ దగ్గర, ప్రషాసన్ నగర్, షేక్ పేట, జూబ్లిహిల్స్, హైదరాబాద్-500033.

**సర్ / మేడమ్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలేసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది.25-02-2022

## బండి సంజయ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

-తెలంగాణ అడ్వకేట్ జెఎసి కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి

**ముషీరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ కవితకు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేసిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి, వారి న్యాయవాదులకు కంగ్రాట్స్ అంటూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ బండి సంజయ్ వ్యాఖ్యలు వింటూ ఉంటే న్యాయవాదుల వృత్తి పైన అవగాహన లేకుండా ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్లు స్పష్టమవుతోందన్నారు. సుప్రీం కోర్టు కేసు పూర్వాపరాలను విశ్లేషించి, సీబీఐ, ఈడీ దర్యాప్తుపై అనుమానం వ్యక్తం చేసిందని, ఇదో పెద్ద స్కాం అంటూ నెలల పాటు విచారణ జరిపించి, ఒక్క రూపాయి కూడా రికవరీ చేయకపోవటమేమిటని కోర్టు కూడా ప్రశ్నించిందని గుర్తు చేశారు. విచారణ భవిష్యత్తులో ముగిసే అవకాశం లేదని, అండర్ ట్రయల్ కస్టడీ పేరుతో నిందితులను నెలల తరబడి జైల్లో ఉంచటం అంటే శిక్షించటమేనని, ఇది సరియైన పద్ధతి కాదని సుప్రీం కోర్టు అభిప్రాయపడిందని, ఇటువంటి నేపథ్యంలో బండి సంజయ్ అవగాహనా రాహిత్యంతో వ్యాఖ్యలు చేయటం సరికాదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తమ రాజకీయ అధికార లబ్దికోసం ప్రతి పక్ష నేతలను సీబీఐ, ఈడీ దర్యాప్తు సంస్థల పేరుతో లొంగ తీసుకోవటం మాని స్వతంత్ర్య ప్రతిపత్తి గల సంస్థల్లో తమ అధికార జోక్యాన్ని మానుకొంటేనే ప్రజల మన్నన పొంది పదికాలాల పాటు పరిపాలిస్తారని అన్నారు.

## హైడ్రాకు గౌడ కల్లుగీత సంఘాల సంపూర్ణ మద్దతు

విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్

**హైదరాబాద్, ఆగస్ట్ 28, ప్రభాతవార్త:** చెరువులు, నాలాలపై అక్రమంగా నిర్మించిన కట్టడాలను కూల్చివేస్తూ పర్యావరణాన్ని కాపాడుతున్న హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ (హైడ్రా)కు గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ సంపూర్ణ మద్దతు తెలియచేస్తోందని ఆ కమిటీ ఛైర్మన్ బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్ స్పష్టం చేశారు. బుధవారం చిక్కడపల్లిలోని సమన్వయ కమిటీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వర్కింగ్ ఛైర్మన్ చెలికట్టె విజయ్‌కుమార్‌లతో కలసి మాట్లాడుతూ హైడ్రాను ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, కమీషనర్ రంగనాథ్‌కు ప్రత్యేక ధన్యవాదములు తెలియచేశారు. ఎలాంటి ఒత్తిళ్లకు తావు లేకుండా కూల్చివేతలను పకడ్బందీగా, చిత్తశుద్ధితో చేయాలని విజ్ఞప్తి చేశారు. సమైక్య పాలనలో కానీ, ఆ తరువాత కానీ తెలంగాణలో జరిగిన చెరువులు, నాళాల విధ్వంసంపై ప్రత్యేక విచారణ చేపట్టాలని కోరారు. అక్రమంగా ఇన్నాళ్లూ సంపాదించిన సొమ్మును ఆక్రమణదారుల నుండి భేషరతుగా రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. హైడ్రాపై ప్రజలలో విశ్వాసం పెరిగిందని, ఇదే విధంగా హైడ్రాను మరింత బలోపేతం చేసి, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈ ఆక్రమణలపై కొరడా ఝుళిపించాలని కోరారు.

## భగవంతున్ని వేడుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయి : ఎమ్మెల్యే శ్రీగణేష్



మారేడ్‌పల్లి శ్రీ క్రిష్ణ జన్మాష్టమి రథయాత్రలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్, సంతోష్ యాదవ్, కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు

**కంటోన్మెంట్,ఆగస్టు 28 ప్రభాతవార్త:** భగవంతున్ని వేడుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. శ్రీ క్రిష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని సుబ్రమణ్య స్వామి దేవాలయ మాజీ చైర్మన్, కంటోన్మెంట్ యాదవ సంఘం అధ్యక్షుడు చిత్రబోయిన సంతోష్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి వెస్ట్ మారేడ్‌పల్లిలో నిర్వహించిన శ్రీ క్రిష్ణ రథయాత్ర వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలన్నారు. ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో జీవించాలని స్వామి వారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్య సభ సభ్యుడు ఎం.అనీల్ కుమార్ యాదవ్, మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరవింద్ యాదవ్, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు అల్లాడి గౌరి శంకర్, నందికంటి రవి, ముప్పిడి మధుకర్, రంగ రవిందర్ గుప్త, చిత్రబోయిన మల్లేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థులు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలి : సంజయ్ ఖజురియా**

**కంటోన్మెంట్,ఆగస్టు 28 ప్రభాతవార్త:** ప్రభుత్వపాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులు విద్యాపరంగా అభివృద్ధి చెంది సమాజాభివృద్ధి కోసం పాటుపడాలని నెస్లే ఇండియా కార్పోరేట్ అఫైర్స్ డైరెక్టర్ సంజయ్ ఖజురియా తెలిపారు. నెస్లే హెల్త్ కిడ్స్ ఇండియా ఫొగ్రామ్‌లో భాగంగా బుధవారం కంటోన్మెంట్ 8వ వార్డు రీసాల బజార్‌లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా పోషక ఆహార, గ్రామీణ అభివృద్ధి, విద్యా, నీరు, పారశుద్ధ్యం, పర్యవరణం, విపత్తు వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లారం ప్రభుత్వపాఠశాల హెచ్ఎం పద్మజా, హెచ్ఎం శివప్రసాద్, స్కూల్ అసిస్టెంట్‌లు కుస్మలత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పథకాలు దేశంలోనే అదర్శం : తలసాని

కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

**కంటోన్మెంట్,ఆగస్టు 28 ప్రభాతవార్త:** పేద, మధ్య తరలగతి అడపిల్లల తల్లిదండ్రులకు భారం పడకుండా మాజీ సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలతో ఎంతో ఉపమనం కలుగుతుందని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తలసాని నివాసంలో బేగంపేట్ డివిజన్‌కు చెందిన 28 మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ టీ.మహేశ్వరీ, బిఆర్ఎస్ నాయకులు శ్రీహరి, హరీఫ్, అఖీల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అమరవీరులకు విప్లవ జోహార్లు : సిపిఎం

పతాకావిష్కరణలో పాల్గొన్న సిపిఎం నాయకులు

**నిజాంపేట్, ఆగస్ట్ 28, ప్రభాతవార్త**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్ ఎలిఫెంట్ సర్కిల్ సిపిఎం బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం విద్యుత్ పోరాట అమరవీరులకు విప్లవ జోహార్లు అర్పిస్తూ స్మరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల నాయకులు బాల వెంకటేశ్వరరావు పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా కమిటీ సభ్యులు బి.వెంకట రామయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజానీకంపై విద్యుత్ భారాలను మోపే నాటి ప్రపంచ బ్యాంకు విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం వామపక్ష పార్టీలు పెద్ద ఎత్తున పోరాటం నిర్వహించాయన్నారు. ఆ పోరాటంలో అమరులైన రామకృష్ణ బాలస్వామి విష్ణు వర్ధన్ రెడ్డి త్యాగాలు చిరస్మరణీయమని, భవిష్యత్ పోరాటాలకు స్ఫూర్తిదాయకమన్నారు. సిపిఎం మండల నాయకులు ఎం. చంద్రశేఖర్, బాల వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ విద్యుత్ సంస్కరణలను త్రిప్పికొడుతూ సాగిన మహత్తర కమ్యూనిస్టుల పోరాటం నేటికీ ఏ ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల జోలికి పోనివ్వకుండా చేసిందని కొనియాడారు. నేడు రాష్ట్రంలో అమలవుతున్న వ్యవసాయానికి ఉచిత విద్యుత్ పథకం నాటి పోరాటం ఫలితమేనన్నారు. సామ్రాజ్యవాద ప్రపంచ బ్యాంకు విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన కమ్యూనిస్టులు నిర్వహించిన విద్యుత్ పోరాట స్ఫూర్తి నేటి తరాలు అందిపుచ్చుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రజా పోరాటాలకి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి కామ్రేడ్ జి.వెంకటరాజం అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకలు కృష్ణయ్య, ఎన్.బాలపీరు, నారాయణ, మణి, నాగేశు, వెంకటమ్మ, యాదగిరి, నరసింహ, నీలా తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు వినతిపత్రం అందజేస్తున్న గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ నేతలు

**హైదరాబాద్, ఆగస్ట్ 28, ప్రభాతవార్త:** అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇప్పించాలని గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు మామిడి సోమయ్య, బొల్లం శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. బుధవారం సొసైటీ సభ్యులతో కలసి వారు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యపై వారు మంత్రితో చర్చించారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్య రాష్ట్ర వ్యాప్తంగా ఉందని, గ్రేటర్ పరిధిలో జఠిలంగా ఉందని, గత ఎన్నికలలో కూడా ముఖ్యమంత్రి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. దీనిపై స్పందించిన మంత్రి అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వటానికి ప్రత్యేక జీవో రావాలని, ప్రభఉత్వం కూడా ఆ ప్రయత్నం చేస్తుందని స్పష్టం చేశారు. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని, త్వరలోనే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇప్పించేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో ఐఎఫ్‌డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పి.ఆనందం, సొసైటీ ప్రతినిధులు సీతారామచందర్‌రావు, సీహెచ్ వీరారెడ్డి, పి.నాగవాణి, వెంకట్‌రెడ్డి, పుష్పలత తదితరులు ఉన్నారు.

## మేయర్‌ను కలిసిన జెడ్పిహెచ్ఎస్ ఉపాధ్యాయులు

మేయర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

**నిజాంపేట్, ఆగస్ట్ 28, ప్రభాతవార్త**

నిజాంపేట్ జెడ్పిహెచ్ఎస్ ఉపాధ్యాయులు విజయ్ భాస్కర్‌రెడ్డి, రాంచందర్‌లు బుధవారం మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు మౌలిక వసతులు, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వినతిపత్రం అందజేశారు. ఇందుకు మేయర్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు కృషి చేస్తానని తెలియజేశారు.

**సికింద్రాబాద్‌కు నిధులు విడుదల చేయాలి : మోహన్**

మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కాంగ్రెస్ ఓబిసి నేతలు మోహన్, వెంకటేశ్ యాదవ్ తదితరులు

**అడ్డగుట్ట,ఆగస్టు 28 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ అసెంబ్లీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల చేయాలని కోరుతూ నార్తులాలాగూడకు చెందిన కాంగ్రెస్ ఓబిసి ఎం.మోహన్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు వెంకటేశ్ యాదవ్, రాము, రాహుల్, హర్ష పాల్గొన్నారు.

## ఉచితంగా 'శ్రీలలిత, విష్ణుసహస్రనామ స్తోత్రమ్' గ్రంథాలు

గానసభ అధ్యక్షుడు కళావిఎస్. జనార్దనమూర్తి

**చిక్కడపల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త:** రాబోయే గణపతి నవరాత్రోత్సవాల సందర్భాన్ని పురస్కరించుకుని ప్రముఖ రచయిత, శ్రీశైల దేవస్థానం పూర్వ ప్రత్యేక సలహాదారు పురాణపండ శ్రీనివాస్ అద్భుత రచనా సంకలనం 'శ్రీ లలిత, విష్ణుసహస్రనామ స్తోత్ర వైభవ' గ్రంథాన్ని జంటనగరాల్లో సాంస్కృతిక, సాహిత్య, కళా సంస్థలకు, అర్చకులకు, వేదపండితులకు, వేద పాఠశాలలకు ఉచితంగా అందజేస్తున్నట్లు శృంగేరి జ్ఞానసరస్వతి ఆలయం ధర్మాధికారి కళావిఎస్. జనార్దనమూర్తి తెలిపారు. సుమారు మూడు వందల పేజీలతో, వందకుపైగా స్తోత్ర విద్యలతో రూపుదిద్దుకున్న 'శ్రీ లలిత, విష్ణుసహస్రనామ స్తోత్ర వైభవం', మంగళ గ్రంథాన్ని వచ్చే సెప్టెంబరు నెల 3,4 తేదీలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్ర ఐదు గంటల వరకు ముషీరాబాద్ గాంధీ ఆసుపత్రతి ఎదురుగా ఉన్న జ్ఞానసరస్వతీ ఆలయంలో పొందవచ్చన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి, కిమ్స్ హాస్పిటల్ చైర్మన్ బొల్లినేని క్రిష్టయ్య సౌజన్యంతో అందిస్తున్న ఈ పవిత్ర గ్రంథాన్ని గతవారంలో ఒకేరోజున తెలంగాణలో కేంద్ర భూగర్భగనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ శ్రీదుర్గామల్లేశ్వరస్వామి సన్నిధిలో ఆ రాష్ట్ర దేవాదాయధర్మాదాయ శాఖ మంత్రి ఆనంద రామనారాయణరెడ్డి ఆవిష్కరించారన్నారు. తొలిసారిగా ఇంతటి మహాగ్రంథ వితరణకు పూనుకున్నతమకు ఈ పవిత్ర కార్యక్రమంలో సహకరించిన ప్రముఖ రచయిత పురాణపండ శ్రీనివాస్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్,బిజెపివి కుమ్మక్కు రాజకీయాలు

-బిఆర్ఎస్ యూత్ నేత రవీందర్‌యాదవ్

ఎమ్మెల్సీ కవితను కలిసిన బీఆర్ఎస్‌వీ యూత్ నేత రవీందర్ యాదవ్

**శేరిలింగంపల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త :** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు లిక్కర్ కేసులో బెయిల్ రావటం సంతోషదాయకమని బీఆర్ఎస్ యూత్ నేత రవీందర్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టులో న్యాయం గెలిచిందని, న్యాయవ్యవస్థపై నమ్మకంతో పోరాటం చేశామని, చివరకు న్యాయమే గెలిచిందనివ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు విచారణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసి కేంద్ర దర్యాప్తు సంస్థలను తమ ఆధీనంలో పెట్టుకుని ఇబ్బందులకు గురిచేశారని ఆయన ఆరోపించారు. కవితకు బెయిల్ లభించటం సంతోషకరంగా ఉందన్నారు. కడిగిన ముత్యంలా ఎమ్మెల్సీ కవిత అన్ని కేసుల నుంచి బయటకు వస్తారన్నారు. మోడీకి ఎదురొడ్డి నిలిచిన వీరవనిత కవితని ఆయన కొనియాడారు. కర్ణాటక స్కాంలో ఉన్న తెలంగాణ కాంగ్రెస్‌నేతలపై ఎందుకు బీజేపీ నేతలు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని ఆయన సూచించారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌కు దమ్ముంటే కాంగ్రెస్ నేతల స్కాంలపై సీబీఐ,ఈడీ విచారణను కోరాలని సవాల్ విసిరారు. ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఎమ్మెల్సీ కవిత, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లకు ఎయిర్‌పోర్ట్‌లో బీఆర్ఎస్‌వి నేత రవీందర్ ఘన స్వాగతం పలికారు.

## హైడ్రా కమిషనర్‌ను కలిసిన బిఆర్ఎస్ నేత సుధాకర్‌రెడ్డి

హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు అంబర్‌పేట బతుకమ్మ కుంట వివరాలు తెలుపుతున్న బిఆర్ఎస్ ఇంచార్జి సుధాకర్‌రెడ్డి.

**హైదరాబాద్, ఆగస్టు 28 ప్రభాతవార్త :** అంబర్‌పేట్‌లోని బతుకమ్మ కుంట విషయంపై బిఆర్ఎస్ ఇంచార్జి ఎడ్ల సుధాకర్‌రెడ్డి బుధవారం హైడ్రా కమీషనర్ రంగనాథ్‌ను కలిశారు. బతుకమ్మ కుంటపై కాంగ్రెస్ నేతలు విహెచ్ తదితరులు మీకు తప్పుడు సమాచారం ఇచ్చారని, తన వద్ద ఉన్న డాక్యుమెంట్లు వాస్తవాలను కమీషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ, మా ప్రైవేటు కుప్కి భూమి అక్కడ ఉందని, భూమి శిస్తు కూడా మేము కట్టామని, ఇందుకు సంబంధించి రెవెన్యూ శాఖ ఇచ్చిన టిఎస్ఎల్ ఆర్, సేతువారి కాపీ, 1960 ఆర్ఓఆర్, మ్యుటేషన్ కాపీ, పట్టా పాస్ బుక్ కాపీలను కమీషనర్‌కు అందజేయడం జరిగిందన్నారు. పార్క్ అనేది ప్రభుత్వం అక్వైర్ చేసి బాగ్ అంబర్‌పేట్ సొసైటీ, తులసీ కొఆపరేటివ్ సొసైటీలకు అలాట్ చేసిన భూమిలో ప్రొవైడ్ చేయాలని రెవెన్యూ శాఖ ఎంసిహెచ్‌కు గతంలో హ్యాండోవర్ చేసిందని, దానికి సంబంధించిన డాక్యుమెంట్లను సైతం కమీషనర్‌కు ఇవ్వడం జరిగిందన్నారు. అక్వైర్ చేసిన భూమిలో పార్కును ఏర్పాటు చేయకపోగా వి.హనుమంతరావ్ మా ప్రైవేటు భూమి సర్వే నెంబర్ 563/1పై కన్నేశారని ఆరోపించారు. గతంలో ప్రభుత్వం వీకర్ సెక్షన్‌కు అలాట్ చేసిన భూమిని విహెచ్ తన పదవి, పలుకుబడిని ఉపయోగించి భాగ్ అంబర్పేట్ సొసైటీ, తులసీ వెల్ఫేర్ సొసైటీలకు అలాట్మెంట్ చేయించారని వివరించారు. పక్కనున్న మా భూమిని పార్కుగా చూపించి లేఔట్ పర్మిషన్లు తీసుకొన్నారని, దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని కమీషనర్‌ను కోరామని సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఇందుకు స్పందించిన హైడ్రా కమీషనర్ రంగనాథ్ మాట్లాడుతూ రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల రికార్డులు పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని సుధాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అహ్మద్ , హకీం, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లోని మంజీరాపైప్‌లైన్ పనులను త్వరగా పూర్తి చేయాలి : జగదీశ్వర్‌గౌడ్

**శేరిలింగంపల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త**

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో పెండింగ్‌లో ఉన్న మంజీరా పైప్‌లైన్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని శేరిలింగంపల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీఇంచార్జి వి.జగదీశ్వర్‌గౌడ్ హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ అధికారులను కోరారు. ఈ మేరకు హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ జనరల్ మేనేజర్ బ్రిజేశ్‌ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ.. హఫీజ్‌పేట్ ఫ్లైఓవర్ నుంచి చందానగర్ వరకు మంజీరారోడ్డులో చేపట్టిన పైప్‌లైన్ పనులు చాలా కాలంగా నిలిచిపోయాయని, వాటిని త్వరితగతిన పూర్తిచేసి రోడ్డు నిర్మాణం పనులు చేపట్టేందుకు కృషి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మార్గదర్శకత్వంలో రాష్ట్ర మునిసిపల్ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్‌బాబు దిశానిర్దేశంలో శేరిలింగంపల్లి నియోజక వర్గ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ముందుకు సాగుతున్నామన్నారు. నియోజకవర్గ అభివృద్ధి పనులు పూర్తిస్థాయిలో చేపట్టంలో తమవంతు కృషిచేస్తానని తెలిపారు. మంజీరా పైప్‌లైన్ పనులతో ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టడం జరుగుతుందన్నారు అదే విధంగా మంజీరాపైప్‌లైన్‌తో పాటు రోడ్డు నిర్మాణం పనులు పూర్తిచేసేలా కూడా కృషిజరుగుతోందని ఆయన అన్నారు. ఇందులో భాగంగానే హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ జీయం బ్రిజేశ్‌ను కలవటం జరిగిందని, మియాపూర్,హఫీజ్‌పేట్, మాదాపూర్ గచ్చిబౌలికొండాపూర్, లింగంపల్లి పరిధిలో నూతన పైప్‌లైన్ పనులకు ఎస్టిమేషన్ సిద్ధం చేసేలా అధికారులను ఆదేశించాలని కోరారు. శేరిలింగంపల్లి

పెండింగ్‌లోని మంజీరాపైప్‌లైన్ సమస్యలపై వినతి హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ అధికారికి వినతి పత్రాన్ని అందిస్తున్న జగదీశ్వర్‌గౌడ్

నియోజకవర్గ పరిధిలో పెండింగులో ఉన్న మంజీరా పైప్‌లైన్ పనులను,అదేవిధంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేయాలని, మియాపూర్ డివిజన్ పరిధిలోని నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు,గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనలు, మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాతృశ్రీనగర్,అపర్ణకౌంటి డ్రైనేజీ పైప్‌లైన్ పనులు, చందానగర్ డివిజన్ పరిధిలో నూతనంగా చేట్టాల్సిన డ్రైనేజీ పైప్‌లైన్ పనులపై హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ అధికారులను కలిసి వినతి పత్రాన్ని అందించటం జరిగిందన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గ అభివృద్ధికి బాటలువేస్తూ ,మౌళిక వసతుల కల్పనకు పెద్దపీట వస్తామని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడకుండా ప్రజలకు సౌకర్యవంతమైన,మెరుగైన జీవన విధానాన్ని, సౌకార్యలను కల్పించటంకోసమే శాయశక్తుల కృషిచేస్తున్నామని ఆయన తెలిపారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**కొంపల్లి, ఆగస్ట్ 28, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని దూలపల్లిలో జరిగిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలంగౌడ్‌ను ఘనంగా సత్కరించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీశైలంగౌడ్‌ను సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : శ్రీగణేష్

**కంటోన్మెంట్,ఆగస్టు 27 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ 6వ వార్డు నందమూరి నగర్‌లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్. శ్రీగణేష్ పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ సమస్య అస్తవ్యస్థంగా ఉందని, వర్షాలు వచ్చినప్పుడు బస్తీ వదర నీటితో జలమయమై పోతుందని ఆయన దృష్టికి తెచ్చారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
ప్రధాన రవాణా కార్యాలయం, కూకట్‌పల్లి జోన్
GHMC

నిట్ నం. 05/GHMC/KPZ/CTO/2024-25 తేది : 28.08.2024

పనిపేరు: 1. 2024-కూకట్‌పల్లి జోన్, మూసాపేట సర్కిల్ 23లో, IDL ట్యాంక్ మరియు సున్నం చెరువు నుండి గణేశ్ విగ్రహాల తొలగింపుకు మరియు రవాణాకు మెషీనరీ మరియు మనుషుల ఏర్పాటు. అంచనా మొత్తం /ECV : 32.50. 2. 2024- అదే జోన్ కూకట్‌పల్లి సర్కిల్

## కరాటే కుంపు ఛాంపియన్షిప్ పోటీల్లో లయోలా విద్యార్థుల ప్రతిభ

**ఎల్బీనగర్, ఆగస్టు 28 (ప్రభాతవార్త) :**

ఎల్బీ స్టేడియంలో 2024 నిర్వహించిన 35వ జాతీయస్థాయి కరాటే కుంపు ఛాంపియన్షిప్ పోటీలలో సరూర్ నగర్ లయోలా పాఠశాల విద్యార్థులు పది బంగారు పథకాలు సాధించినట్లు లయోల పాఠశాల డైరెక్టర్ మహమ్మద్ ఇస్తీయాక్ గుల్షాన్ తెలిపారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో బంగారు పథకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలపై కూడా ప్రోత్సహిస్తామన్నారు. విద్యార్థులకు పాఠశాల దశ ఎంతో ముఖ్యమైనదని, ఈ దశలోనే వారు ఎంచుకున్న మార్గం వైపు అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కొడటి హర్షిత, అకడమిక్ ఇంచార్జ్ ఉదయ రాణి, కరాటే మాస్టర్ మారే గౌనీ నరేందర్ గౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్ని కుట్రలు చేసినా కేసీఆర్‌ని భయపెట్టలేరు : అరవింద్ శర్మ

**ఎల్బీనగర్, ఆగస్టు 28 (ప్రభాతవార్త) :**

బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ఎన్ని కుట్రలు చేసిన కెసిఆర్ ను భయపెట్టలేరని మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. ఎమ్మెల్సీ కవితకు బెయిల్ రావడంతో ఆర్కేపురంలో పార్టీ కార్యాలయంలో మంగళవారం స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొట్టమొదటి నుండే కెసిఆర్ ఇది ఒక అబద్ధం, మోసపూరితమైన కేసు అని అన్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆడుతున్న డ్రామా తప్పితే ఈ కేసులో అంత పసలేదన్నారు. సుప్రీంకోర్టులో చూసిన వాదోప వాదనలు చూసిన తర్వాత కెసిఆర్ అన్న విధంగానే కవిత కడిగిన ముత్యంలాగా బయటికి వచ్చిందన్నారు. మహిళ అని కనికరం లేకుండానే అనారోగ్యంగా ఉన్న కూడా ఐదు నెలలు కవితను ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, గొడుగు శ్రీనివాస్, కొండల శ్రీనివాస్, శ్రీమన్నారాయణ, సాజిద్, శ్యామ్ గుప్తా,మహేందర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, పెంబర్తి శ్రీనివాస్, జగన్, దీపక్, మురళీధర్ రెడ్డి పాల్గొన్నారు.

## నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**కుషాయిగూడ, ఆగస్టు 28 (ప్రభాతవార్త) :**

ఉప్పల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని కాప్రా డివిజన్ ఎల్లారెడ్డి గూడ సాయి సుమ ఎన్క్లేవ్ లో 32 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పళ్ళను స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని కాలనీలో గల సమస్యలను పరిష్కరించే క్రమంలో ముందుకు వెళ్తామన్నారు. ముఖ్యంగా రోడ్లు డ్రైనేజీ మంచినీటి సరఫరా పై శ్రద్ధ వహిస్తున్నామన్నారు. డెంగ్యూ మహమ్మారి రోజురోజుకు విజృంభిస్తున్న క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా దోమల బెడద నుంచి పారిశుద్ధత పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు నాగ శేషు, నాగరాజ్, పవన్, గిల్బర్ట్, వాటర్ వర్క్స్ ఏజీఎం సతీష్, జిఎం రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక

### కాప్రా డిప్యూటీ కమిషనర్ జగన్

**కుషాయిగూడ, ఆగస్టు 28 (ప్రభాతవార్త) :**

కాలనీలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామని కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా పనిచేస్తున్న ముకుంద రెడ్డి బదిలీపై షేర్ లింగంపల్లి సర్కిల్‌కు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో బదిలీపై వచ్చిన జగన్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమన్నారు. వర్షాకాలంలో లోఫర్ ప్రాంతాలపై దృష్టి సారిస్తున్నామన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ పనులు మరింత మెరుగుపరుస్తున్నామని తెలిపారు. దోమల నివారణకు వాగింగ్ పిచికారి లాంటి కార్యక్రమాలు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# ప్రమాదకరంగా యూటర్న్

**తుర్కయంజాల్, ఆగస్టు 28 (ప్రభాతవార్త) :**

తుర్కయంజాల్ మున్సిపాలిటీ సాగర్ హైవే గుర్రం గూడా నుండి ఔటర్ రింగ్ రోడ్డు వరకు యూటర్న్ ల వద్ద సిగ్నల్ పాయింట్ లేక. ఇబ్బంది పడుతున్న ప్రజలు, పోదాచార్యులు. రద్దీని తగ్గించడానికి యూ టర్న్ లను ఏర్పాటు చేస్తుంటారు. కానీ ఇక్కడ అంతా రివర్స్ ప్రమాదాలు జరగడానికి యూ టర్న్ను చేసినట్లుగా ఉంది. వివరాల్లోకి వెళితే రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మెట్ మండలం తుర్కయంజాల్ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ హైవేచౌరస్తా పరిధిలో వాహనాలతో రహదారి రద్దీగా ఉంటుంది. గతంలో ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ పోలీసులు చౌరస్తా వద్ద వాహనాలు మలుపు తీసుకోకుండా. రోడ్డును మూసివేసి దూరములో యూటర్న్ ఇవ్వడం జరిగింది. తుర్కయంజాల్ రాగన్నగూడ కరెంటు సబ్స్టేషన్ వద్ద యూటర్న్ ఏర్పాటు చేసే క్రమంలో కొంత మేరకు రోడ్డును తవ్వి దానిని అలాగే వదిలేశారు. దీంతో అక్కడ పెద్ద గుంత ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. గుంతలు పెద్దగా ఉండటంతో యూటర్న్ వద్ద రద్దీ ఏర్పడి ప్రమాదాలు కూడా సంభవిస్తున్నాయి. ఇప్పటికైనా యూటర్న్ వద్ద ఏర్పడిన గుంతలకు మరమ్మతులు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ప్రమాదాల ను నివారించడానికి ఏర్పాటుచేసిన యూటర్న్ ప్రమాదాలకు దారి తీయడం వెంటనే వాహనదారులు సంబంధిత అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికీ ఆ ప్రాంతాన్ని అధికారులు చూసి చూడనట్టుగా వెళ్తున్నారు. అదేవిధంగా గతంలో యూటర్న్ వద్ద ఎంతోమంది ప్రమాదాలు జరిగి చనిపోవడం జరిగింది. అయినా అధికారులు చూసి చూడనట్టుగా వెళుతున్నారు

**పట్టించుకోని అధికారులు: నిత్యం రద్దీగా సాగర్ హైవే..**

తుర్కయంజాల్ చౌరస్తా సాగర్ రహదారిపై ఏర్పాటు చేసిన యూటర్న్, ప్రమాదాలకు దారితీస్తుందన్నారు. ఈ ప్రాంతంలో రోజు అధికారులు ప్రజా ప్రతినిధులు వెళుతున్న వారికి ఈ సమస్య కనబడడం లేదా అని ప్రజలు వాపోయారు. అధికారులకు పలుమార్లు సమస్యలను విన్నవించినా పట్టించుకోవడంలేదని, సమస్య పరిష్కార మయ్యేలోపు ఇంకెన్ని ప్రమాదాలు జరుగు తాయో ప్రజలు ప్రాణాలు కోల్పోతారో ప్రతిరోజు భయపడిపోతున్నారు. ఇప్పటికైనా సం బంధిత అధికారులు వెంటనే స్పందించి ఇంకా పై ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకొని, గుంతలను తాత్కాలంగా కాకుండా ఫార్మేట్ గా మళ్లీ కొంత పడకుండా పూడ్చాలని కోరారు. ప్రతి ఒక్క యూటర్న్ లో వద్ద సిగ్నల్ పాయింట్ పెట్టాలని పోలీస్ అధికారులను ప్రజలు కోరారు.

### వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుంచపు వెంకటకృష్ణ..

గుంతలతో ప్రమాదకరంగా మారిన తుర్కయంజాల్ సాగర్ హైవే యూటర్న్ వద్దా మలుపు అధికారులకు ఏలాంటి స్పందన లేకుండా పోయింది. అలాగే యూటర్న్ వద్ద గుంతల వల్ల మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి అధికారులు వెంటనే యుటర్న్ వద్ద రోడ్డు లెవెల్ చేసి గుంతలను సరి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

### తుర్కయంజాల్ మున్సిపాలిటీ వడ్డెర వృత్తిదారుల సంఘం అధ్యక్షుడు నర్ర పాండు..

**అధికారులకు ఈ చిన్న సమస్య కనబడటం లేదా..**

ప్రజల సంక్షేమం కోసమే కృషి చేస్తున్నా మని, వారి అభివృద్ధికి కోట్లు ఖర్చు చేస్తున్నామని, చెప్తున్నారు అధికారులకు ప్రజాప్రతినిధులకు ఈ చిన్న సమస్యలు కనబడటంలేదా అని ప్రశ్నిస్తున్నారు. ప్రజలకు ఎలాంటి ప్రమా దాలు గురికాకుండా చూడవలసిన బాధ్య త అధికారులపై ఉందని గుర్తు చేసారు. ఇలాంటి చిన్నచిన్న సమస్యలవల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురికావాల్సి వస్తుందని తెలిపారు. ఇప్పటికే ప్రజలు ఎన్నో సమస్యలు ఎదు ర్కొంటున్నారు, కాబట్టి ఇంట్లో నుండి ఏదైనా అత్యవసరం ఉండి రోడ్డుపైకి వెళ్లాలంటే ప్రజలు ఇంటికి వచ్చినదాకా నమ్మకం లేకుండా అయిపోయిందని ప్రజలు భయపడిపోతున్నారు యూటర్న్ వద్ద గుంత ఉండడం వలన ప్రజలు బయటికి వెళ్లి ఇంటికి రావడానికి నమ్మకం లేదంటున్నారు. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని ప్రజలు వాపోతున్నారు. ప్రమాదాలను నివారించ డానికి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఫాగింగ్, స్ప్రే కాప్రాలో.. కనుమరుగు

### డెంగ్యూ మహమ్మారికి బలవుతున్న కాప్రా ప్రజలు

**కుషాయిగూడ, ఆగస్టు 28 (ప్రభాతవార్త) :**

డెంగ్యూ మహమ్మారి ఈ కారణమవుతున్న దోమల నివారణకు ఫాంగింగ్ స్ప్రే లాంటి నివారణ కార్యక్రమాలు చేయడంలో జిహెచ్ఎంసి అధికారులు పూర్తిగా విఫలమయ్యారు అనడానికి కాపురాల్లో పెరిగిపోతున్న డెంగ్యూ కేసులో నిదర్శనంగా చెప్పవచ్చు. డెంగ్యూ వ్యాధి రోజురోజుకు సమాజంలో ప్రజలను వణికిస్తున్న సందర్భంగా జాగ్రత్తలు తీసుకోండని ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ ఉప్పల్ నియోజకవర్గ జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ పరిధిలో వాటి నివారణకు చేపట్టవలసిన ఏ ఒక్క పారిశుద్ధ కార్యక్రమాలు కూడా చేయకపోవడం అధికారుల విధి నిర్వహణ నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం. ఫాగింగ్ మిషన్లు ఎలా ఉంటాయో ప్రజలు మర్చిపోయే స్థితికి వారి పనితీరు ఉన్నదని చెప్పవచ్చు. కాప్రా సర్కిల్ పరిధిలో కాప్రా డివిజన్ అశోక్ మనోజ్ కాలనీలో నివాసం ఉండే ఓ ఇంజనీరింగ్ అధికారి గత వారం రోజుల క్రితం డెంగ్యూ సోకి స్థానిక లైఫ్ లైన్ ఆసుపత్రిలో మృతి చెందిన సంఘటన కు బాధ్యులు ఎవరు. జిహెచ్ఎంసి అధికారులా? ఆసుపత్రి సిబ్బందా,? అదేవిధంగా ఓ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సైతం డెంగ్యూ బారినబడి యశోద ఆసుపత్రిలో కుటుంబం మొత్తం చికిత్స పొందుతుండడం, జై జవాన్ కాలనీ కాప్రా సాయిరాం నగర్ సాయిబాబా నగర్ దాబా గార్డెన్స్ ఎల్లారెడ్డి గూడా వంపుగూడ అశోక్ మనోజ్ కాలనీ ప్రాంతాల్లో సైతం అనేకమంది బాధితులు డెంగ్యూ వ్యాధితో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దోమలు విపరీతంగా పెరిగిపోతున్నప్పటికీ సంబంధించిన చర్యలు లేకపోవడం శోచనీయంగా తయారయింది. స్థానిక ప్రజాప్రతినిధుల సైతం ఫాగింగ్ స్ప్రే చేయడానికి ఏమాత్రం పట్టించుకోవడం లేదు అనడానికి అధికారుల నిర్లక్ష్యం నిలువుటద్దంలో నిలుస్తున్నది. చర్యలు చేపట్టకపోతే ముందు డెంగ్యూ దోమకాటుకు భలే వందల సంఖ్యలో ప్రాణాలు కోల్పోవాల్సిన దుస్థితి నెలకొంటుందని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో ఖాళీ ప్లాట్లలో చెట్లు విచ్చలవిడిగా పెరిగిపోవడంతో పాటు పార్కులలో మెయింటినెన్స్ సైతం లేకపోవడం డ్రైనేజీ వ్యవస్థ విచ్చలవిడిగా పొంగిపొర్లుతుండడం నీటి నిలువలు ఎక్కువగా ఉన్న కారణంగా నిల్వ ఉన్న నీటిలో లార్వా ఉత్పత్తి అయి దోమలు లక్షల సంఖ్యలో పెరిగిపోయి డెంగ్యూ వ్యాధికి కారణమవుతున్నప్పటికీ సంబంధిత ఎంటమాలజీ విభాగం వారు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం కడు శోచనీయంగా తయారయింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి దోమల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు ఏకరూపెడుతున్నారు.

## ఎమ్మెల్సీ కవిత విడుదల పట్ల జిన్నారం హర్షం

**ఎల్బీనగర్, ఆగస్టు 28 (ప్రభాతవార్త) :**

ఎమ్మెల్సీ కవిత విడుదల కావడం పట్ల చైతన్యపురి డివిజన్ మాజీ కార్పొరేటర్ జిన్నారం విట్టల్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జన్నారం విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో దిల్సుఖ్ నగర్ లోని కనకదుర్గ అమ్మవారి ఆలయంలో111 కొబ్బరికాయలు కొట్టి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కవిత కడిగిన ముత్యం లాగా బయటికి వచ్చిందన్నారు. కక్షపూరితంగా కవితను కేసులో ఇరికించారని, ఇప్పుడు న్యాయమే గెలిచిందని విట్టల్ రెడ్డి తెలిపారు. కక్షపూరితంగా వ్యవహరిస్తున్న బిజెపి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ డివిజన్ అధ్యక్షులు పవన్ కుమార్, అజయ్, వెంకటేష్ గౌడ్, నిరంజన్, జయశ్రీ, సరిత, స్వామి, శ్రీకాంత్, శ్రీను శ్రీకాంత్, మల్లారెడ్డి, అప్పారావు, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## అభయాంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే సబితా పూజలు

**ఎల్బీనగర్, ఆగస్టు 28 (ప్రభాతవార్త) :**

సరూర్నగర్ డివిజన్ పంజాల అనిల్ కుమార్ కాలనీలో అభయాంజనేయ స్వామి దేవాలయ తృతీయ వార్షికోత్సవం కార్యక్రమానికి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిదిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు, ఆలయ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం సబిత ఇంద్రారెడ్డి మాట్లాడుతూ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని, స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ ప్రధానకార్యదర్శి అరవింద్ శర్మ, డివిజన్ బిర్ఎస్ మాజీ అధ్యక్షులు ఇంటూరి అంకిరెడ్డి, మాజీ అధ్యక్షులు ఆకుల అరవింద్ కుమార్, లోకసాని కొండల్ రెడ్డి, ఆకుల అరవింద్, సాజిద్, రిషి, రమేష్ కురుమ, సుశీలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలకు పండుగలను పదవినిస్తాయి : రాజేశ్వర్ రెడ్డి

**మలక్‌పేట, ఆగస్టు 28 (ప్రభాతవార్త) :**

పండుగలు సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని నోబుల్ విద్యాసంస్థల చైర్మన్ ఆర్ రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు మూసారాంబాగ్ నవ్య జూనియర్ కళాశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని నిర్వహించిన ఉట్ల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడంతో విద్యార్థులకు అన్ని అంశాలపై అవగాహన ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రేవతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హరిహర క్షేత్రంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**మలక్‌పేట, ఆగస్టు 28 (ప్రభాతవార్త) :**

మలక్ పేట పల్టాన్ లోనే శ్రీహరి హర క్షేత్రంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. చైర్మన్ సుగురు రమేష్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో ఆలయ అర్చకులు కాసుల చంద్రశేఖర్ శర్మ మంగళగిరి శ్రీనివాసచార్యులు పర్యవేక్షణలో జరిగిన పూజా కార్యక్రమాలకు భక్తులు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు అదేవిధంగా చిన్నారులు శ్రీకృష్ణుడి వేషాదరణతో అలరించారు ఈ కార్యక్రమంలో ఈఓ మార్తాండ రావు సభ్యులు శెట్టి విజయకుమార్ వనం సత్తేందర్ రమేష్ రేణు అగర్వాల్ పారిజాతా రెడ్డి పాల్గొన్నారు. మల్లికార్జున స్వామి దేవాలయంలో ఓల్డ్ మలక్పేట శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు కమిటీ చైర్మన్ చౌకి రవికుమార్ బాబు శ్రీనివాస్ శివరాజ్ రాజారాగౌడ్ పాల్గొని పూజలు నిర్వహించారు.

## విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి : ప్రిన్సిపాల్

**మలక్‌పేట, ఆగస్టు 28 (ప్రభాతవార్త) :**

విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని దిల్సుక్నగర్ బ్రాంచ్ అడ్మిన్ ప్రిన్సిపాల్ ఎస్ వెంకటేశ్వరరావు బ్రాంచ్ అకాడమిక్ ప్రిన్సిపాల్ ఆంజనేయ రెడ్డి తెలిపారు. ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంట్ ఆఫ్ ఇండియా ఇటీవల ప్రకటించిన సీఎంఏ ఫైనల్ సీఎం ఇంటర్ ఫలితాల్లో మాస్టర్ మైండ్స్ హైదరాబాద్ బ్రాంచ్ విద్యార్థులు జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించినట్లు వారు వివరించారు. డి.చరణ్, వై.సిద్ధార్థ, విశ్వనాథ రెడ్డి, వరుణ్ కుమార్, వెంకటలక్ష్మి నారాయణ ర్యాంకులు సాధించారని తెలిపారు. మాస్టర్ మైండ్స్ విద్యాసంస్థ అకాడమిక్ ప్రణాళిక క్రమశిక్షణతో విద్యార్థులు కామర్స్ కోర్సుల జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించారని తెలిపారు.